# కీర్తన 14

ప్రధానగాయకునికి. దావీదు కీర్తన.

– దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు. వారు చెడిపోయినవారు
అసహ్యకార్యములు చేయుదురు. మేలుచేయు వాడొకడును లేడు
2 వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని యెహోవా ఆకాశమునుండి చూచి నరులను
పరిశీలించెను
3 వారందరు దారి తొలగి బొత్తుగా చెడియున్నారు. మేలుచేయువారెవరును లేరు, ఒక్కడైనను లేడు
4 యెహోవాకు ప్రార్థన చేయక ఆహారము మ్రింగునట్లు నా ప్రజలను మ్రింగుచు, పాపము
చేయువారికందరికిని తెలివి లేదా? పాపము చేయువారు బహుగా భయపడుదురు.
5 ఎందుకనగా దేవుడు నీతిమంతుల సంతానము పక్షమున నున్నాడు
6 బాధపడువారి ఆలోచనను మీరు తృణీకరించుదురు. అయినను యెహోవా వారికి ఆశ్రయమైయున్నాడు
7 సీయోనులోనుండి ఇశ్రాయేలునకు రక్షణ కలుగును గాక. యెహోవా చెరలోని తన ప్రజలను
రప్పించునప్పుడు యాకోబు హర్షించును, ఇశ్రాయేలు సంతోషించును

# Psalms 14

To the chief Musician, A Psalm of David.

1 The fool hath said in his heart, There is no God. They are corrupt, they have done abominable works, there is none that doeth good.

2 The LORD looked down from heaven upon the children of men, to see if there were any that did understand, and seek God.

3 They are all gone aside, they are all together become filthy: there is none that doeth good, no, not one.

4 Have all the workers of iniquity no knowledge? who eat up my people as they eat bread, and call not upon the LORD.

5 There were they in great fear: for God is in the generation of the righteous.

6 Ye have shamed the counsel of the poor, because the LORD is his refuge.

7 Oh that the salvation of Israel were come out of Zion! when the LORD bringeth back the captivity of his people, Jacob shall rejoice, and Israel shall be glad.